www.siddipetpower.com

# సిద్ధిపేట పవర్

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

సంపుటి: 01 | సంచిక: 25 | హైదరాబాద్ | సోమవారం | 14-04-2025 | పేజీలు: 04 | వెల 2/-

## వనజీవి రామయ్యకు కన్నీటి వీడ్కోలు

ప్రభుత్వ లాంఛనాలతో ముగిసిన అంత్యక్రియలు



**హైదరాబాద్ ఏప్రిల్ 13(సిద్ధిపేట పవర్):**

పద్మశ్రీ వనజీవి రామయ్య అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో ముగిశాయి. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మంజిల్లా కలెక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య అంతిమ యాత్రకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. చివరిసారిగా వనజీవి భౌతికకాయాన్ని సందర్శించి కన్నీటి వీడ్కోలు పలికారు. రామయ్య పాడెను కుటుంబ సభ్యులతో కలిసి ఖమ్మం రూరల్ తహశీల్దార్ ఈ రాంప్రసాద్, మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మోశారు. అనంతరం రెడ్డిపల్లి స్మశాన వాటికలో రామయ్య అంతక్రియలు నిర్వహించారు.



## నేటి నుంచి భూభారతి

సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

నిర్వహణ ఆ సంస్థకు అప్పగించాలి

సచివాలయంలో సమీక్షా సమావేశం



2

## మోడీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ముందా..?

రేషన్ షాపుల్లో ఇచ్చేవి మోడీ బియ్యమే..

సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ సవాల్






2

## కోహ్లీ కుమ్మేశాడు

- ఆర్సీబీ ఖాతాలో నాలుగో విజయం
- 8 వికెట్ల తేడాతో భారీ విక్టరీ
- 33 బంతుల్లో సాల్ట్ 65 పరుగులు
- 45 బంతుల్లో కోహ్లీ 62
- వందో హాఫ్ సెంచరీ చేసిన విరాట్



2

## శ్రీధర్‌బాబు.. మాట మార్చొద్దు

- బ్యాంక్ నుంచి అప్పు తేలేదా..?
- రూ. 170 కోట్ల కమీషన్ ఎందుకిచ్చారు
- దీనిపై సీఎం ఎందుకు స్పందించట్లేదు
- బీఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే..
- రుణ మధ్యవర్తి ఎవరో చెప్పాలి
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం



2

## నేటి నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు

అంబేద్కర్ జయంతి నాడు జీఓ విడుదల

ఎస్సీ సబ్-కమిటీ డిమాండ్‌ను నెరవేర్చిన కాంగ్రెస్

చట్టం విధివిధానాలను వివరించే జీవోను నేడు జారీ చేస్తాం

రిజర్వేషన్లను పెంపును పరిశీలిస్తున్నాం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2

## వక్ఫ్ చట్టం పేరుతో హింసను ప్రేరేపిస్తున్నారు..

లక్నోలో సీఎం యోగి

తీవ్ర విమర్శలు

ముర్షిదాబాద్ హత్యలను ప్రస్తావించిన సీఎం యోగి

వక్ఫ్ భూములు పేదలకు ఉపయోగపడతాయని యోగి ఆదిత్యనాథ్



2

## ఎట్టి పరిస్థితుల్లో క్షమాపణలు చెప్పను

- నోటీసులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ
- అభ్యర్థులకు జవాబివ్వడంలో చూపాలి
- టీజీపీఎస్సీపై నేను కూడా
- పరువు నష్టం దావా వేయబోతున్నా
- బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి



2

## కేసీఆర్‌పై కోపంతో

అంబేద్కర్‌ను అవమానించొద్దు..

125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి

రాష్ట్ర ప్రభుత్వం నివాళులర్పించాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్



2

# వక్ఫ్ చట్టం పేరుతో హింసను ప్రేరేపిస్తున్నారు..

- లక్నోలో సీఎం యోగి తీవ్ర విమర్శలు
- ముర్షిదాబాద్ హత్యలను ప్రస్తావించిన సీఎం యోగి
- వక్ఫ్ భూములు పేదలకు ఉపయోగపడతాయని యోగి

**లక్నో ఏప్రిల్ 13(సిద్దిపేట పవర్):**

లక్నోలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రతిపక్షాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. వక్ఫ్ చట్టంపై పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన హింసను ప్రస్తావిస్తూ.. ప్రతిపక్షాలు హింసను ప్రేరేపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో ముగ్గురు హిందువులను వారి ఇంటి నుంచి బయటకు లాగి దారుణంగా హత్య చేశారన్నారు. లక్నోలో బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ సమ్మాన్ అభియాన్ కింద నిర్వహించిన రాష్ట్ర వర్క్‌షాప్‌లో బీజేపీ నాయకులను ఉద్దేశించి సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడారు.

"వక్ఫ్ చట్టం పేరుతో హింసను ప్రేరేపిస్తున్నారు. ముర్షిదాబాద్‌లో ముగ్గురు హిందువులను వారి ఇంటి నుంచి బయటకు లాక్కెళ్లి దారుణంగా హత్య చేశారు. ఇంతకీ ఈ ఉదంతానికి ఒడిగట్టిన వ్యక్తులు ఎవరు? వక్ఫ్ భూమి ప్రయోజనం పొందబోయే వాళ్లు ముస్లిం వర్గానికి చెందిన దళితులు, అణగారిన వర్గాల వారే. ఈ భూమి తిరిగి రెవెన్యూ రికార్డుల్లోకి వస్తే.. పేద వాడికి కూడా ఎత్తైన భవనానంలో మంచి ఫ్లాట్ వస్తుంది. పేదలకు మంచి ఫ్లాట్లు వస్తే తమ ఓటు బ్యాంకు పోతుందని విపక్షాలు భయపడుతున్నాయి. అందుకే వీళ్లు హింసను ప్రేరేపిస్తున్నారు." అని సీఎం యోగి వ్యాఖ్యానించారు.

సీఏఏ గురించి ముఖ్యమంత్రి ఆధిత్యానాథ్ ప్రస్తావించారు. "ప్రపంచంలోని ఏ దేశంలో అయిన హిందువులు హింసకు గురైతే వాళ్లు భారత్‌కు వస్తారు. కానీ కాంగ్రెస్‌ఎస్పీ, టీఎంసీ వంటి పార్టీలు దీనికి ఎల్లప్పుడూ అడ్డంకులు సృష్టిస్తాయి. వీళ్లని ఈ పార్టీలు శరణార్థులుగా ఉంచాయి. కానీ బీజేపీ వారిని దత్తత తీసుకుంది. ఈ వక్ఫ్ చట్టం వల్ల వచ్చే భూమి పేదలకు ఆసుపత్రులను అందిస్తుంది. మంచి వైద్య కళాశాలలు నిర్మిస్తారు. మంచి విద్యా కేంద్రాలు సృష్టించబడతాయి. పేద పిల్లలకు చదువుకోవడానికి మంచి సౌకర్యాలు లభిస్తాయి. విపక్షాల ఓటు బ్యాంకు విచ్ఛిన్నమవుతుంది. అందుకే వీళ్లు ఇలాంటి హింసను ప్రేరేపిస్తున్నారు." అని సీఎం యోగి స్పష్టం చేశారు.

## సంక్షేమము లో తెలంగాణ
# దేశానికే ఆదర్శం

- మధిరలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన డిప్యూటీ సీఎం భట్టి
- అన్నిరాష్ట్రాల చూపు తెలంగాణ వైపు
- సన్న బియ్యంతో 3.10 కోట్ల మందికి లబ్ధి
- రూ.9,000 కోట్లు తో రాజీవ్ యువ వికాసం
- జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం అనుమతి పత్రాలు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ
- సన్నధాన్యం బోనస్ కు రూ.2,675 కోట్లు ఖర్చు

**ఖమ్మం,ఏప్రిల్ 13(సిద్దిపేట పవర్):**సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని,పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తున్నారని,అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన మధిర మండలం,మధిర మున్సిపాలిటీలో వందల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన తదుపరి తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత పాలకులు రూ.8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పగిస్తే వాటన్నిటినీ సరి చేసుకుంటూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయడం లేదు అన్నారు.గత పాలకులకు ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పది సంవత్సరాలపాటు సన్న బియ్యం సంగీతం పాడారు తప్ప గింజ కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. పేద వర్గాలకు సన్న బియ్యం పంపిణీ దేశంలో ఎక్కడా జరగడం లేదు అన్నారు.సన్న బియ్యంతో తినాలని ఆశగా ఎదురు చూసే వారికి గత ఉగాది నుంచి రాష్ట్రంలోని 90 లక్షల రేషన్ కార్డులు ఉన్న కుటుంబాలకు,2.85 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఇవే కాకుండా కొత్తగా రాబోతున్న రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో ఒక కోటి రేషన్ కార్డు దారులకు,3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.నిరుపేదలకు సన్న బియ్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేద ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత,అంకిత భావాన్ని ఈ పథకం తెలియజేస్తుందని అన్నారు. కనీ వినీ ఎరుగని గొప్ప కార్యక్రమానికి రాష్ట్ర ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందని తెలిపారు.గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గింజను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రజలను ఈ సందర్భంగా కోరారు.రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయడమే కాదు సన్నధాన్యం సాగు చేసే రైతులకు మరోవైపు బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు.సన్న ధాన్యం సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,675 కోట్ల వెచ్చిస్తున్నట్టు వివరించారు.ఈ కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు రైతు రుణమాఫీ కోసం రూ.21 వేల కోట్లు, రైతు భరోసా కు రూ.18 వేల కోట్లు,సన్నధాన్యం బోనస్ గా రూ.2,675 కోట్లు ,వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటలు ఉచిత విద్యుత్ కోసం రూ.12,500 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వివరించారు. ఇవన్నీ చేపడుతూ తిరిగి పేదలకు సన్న బియ్యం అందించేందుకు రూ.13,525 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. నియామకాల కోసం కోరి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని యువకులు సాధించుకున్నారూ. వారి కలలు నిజం చేసే క్రమంలో ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసాం, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాక మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం రూ.9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరిట కొత్త స్వయం ఉపాధి పథకాలను చేపట్టినట్టు తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటన నాటి నుంచి సాంక్షన్ లెటర్ ఇచ్చేవరకు క్యాలెండర్ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని వివరించారు. వరుస సెలవులు,వివిధ వర్గాల విజ్ఞప్తి మేరకు రాజీవ్ యువ వికాసం గడువును ఏప్రిల్ 14 వరకు పెంచామని,మండల, జిల్లాస్థాయిలో దరఖాస్తుల పరిశీలన ఎప్పటి వరకు ముందే ప్రకటించినట్టు తెలిపారు.జూన్ 2 నుంచి 9 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ,మండల కేంద్రాల్లో శాంక్షన్ లెటర్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు.ప్రకటించిన క్యాలెండర్ ను తూచా తప్పక పాటిస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం కింద ఎంచుకున్న పథకానికి కనీసం మూడు రోజుల నుంచి వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమం,తదుపరి గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్టు డిప్యూటీ సీఎం వివరించారు.నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు.ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, హస్తకళల బోర్డు చైర్మన్ నాయుడు,సత్యం తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు

- చట్టం విధివిధానాలను వివరించే జీవోను నేడు జారీ చేస్తాం
- రిజర్వేషన్లను పెంపును పరిశీలిస్తున్నాం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 13(సిద్దిపేట పవర్):**

అంబేద్కర్ జయంతి సందర్భంగా నేటి నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్ కమిటీ తుది సమావేశం నిర్వహించారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా అమలు మార్గదర్శకాలను కమిటీ క్షుణ్ణంగా సమీక్షించి, జీవో జారీ చేయడానికి తుది ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చట్టం విధివిధానాలను వివరించే జీవోను నేడు జారీ చేస్తామని తెలిపారు.

కాగా, ఎస్సీ వర్గంలో క్రిమీలేయర్‌ను ప్రవేశపెట్టాలన్న కమిషన్ సిఫార్సును కూడా కేబినెట్ సబ్ కమిటీ తిరస్కరించింది. ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఏ ఉప సమూహాన్ని మినహాయించకుండా సమాన ప్రయోజనాలను నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఏ ప్రయోజనాలను నీరుగార్చబోమని, అన్ని ఎస్సీ వర్గాల హక్కులను కాపాడుతూ న్యాయాన్ని పెంపొందించడానికి వర్గీకరణ రూపొందించబడిందని ఆయన హామీ ఇచ్చారు.

2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు ప్రస్తుతం 15% రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని అన్నారు. తెలంగాణలో ఎస్సీ జనాభా దాదాపు 17.5% పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2026 జనాభా లెక్కల డేటా అందుబాటులోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం రిజర్వేషన్లను పెంచే విషయాన్ని పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

అయితే, షెడ్యూల్డ్ కులాలకు ప్రస్తుతం ఉన్న 15 శాతం రిజర్వేషన్లను హేతుబద్ధీకరించడం ఈ ఎస్సీ వర్గీకరణ చట్టం ముఖ్య ఉద్దేశ్యం. ఇందులో 59 ఎస్సీ ఉప కులాలను పరస్పర వెనుకబాటుతనం ఆధారంగా మూడు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ 1 కేటగిరిలో అత్యంత వెనుకబడిన 15 వర్గాలు ఉన్నాయి. మొత్తం ఎస్సీ జనాభాలో ఈ వర్గాలకు చెందిన వారు 3.288 శాతం ఉన్నారు. వారికి ఒక శాతం రిజర్వేషన్లను కేటాయించారు. మధ్యస్తంగా ప్రయోజనాలను పొందే 18 వర్గాలను గ్రూప్ 2 కేటగిరిలో చేర్చారు. మొత్తం ఎస్సీ జనాభాలో వీరు 62.74 శాతం ఉండగా.. 9 శాతం రిజర్వేషన్లను కేటాయించారు. సాపేక్షంగా మెరుగైన 26 వర్గాలకు గ్రూప్ 3 కేటగిరిలో చేర్చారు. వీరు ఎస్సీ జనాభాలో 33.963 శాతం ఉండగా.. 5 శాతం రిజర్వేషన్లు పొందనున్నారు.



# కోహ్లీ కుమ్మేశాడు

- ఆర్సీబీ ఖాతాలో నాలుగో విజయం
- 8 వికెట్ల తేడాతో భారీ విక్టరీ
- 33 బంతుల్లో సాల్ట్ 65 పరుగులు
- 45 బంతుల్లో కోహ్లీ 62
- వందో హాఫ్ సెంచరీ చేసిన విరాట్

**స్పోర్ట్స్ ఏప్రిల్ 13(సిద్దిపేట పవర్):**

ఐపీఎల్ 2025లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌పై బెంగళూరు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్లు సాల్ట్ 65 (33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు), కోహ్లీ 62* (45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) అదరగొట్టడంతో 174 పరుగుల లక్ష్యాన్ని బెంగళూరు 17.3 ఓవర్లలోనే ఛేదించింది. లక్ష్య ఛేదనలో భాగంగా బరిలోకి దిగిన బెంగళూరు మొదటి ఓవర్ నుంచే రాజస్థాన్‌పై ఎదురు దాడికి దిగింది. ఒకవైపు సాల్ట్, మరోవైపు కోహ్లీ ఫోర్లు, సిక్స్‌లు కొడుతూ పరుగుల వరద పారించారు. వీళ్లిద్దరి దూకుడు చూస్తే, మొత్తం టార్గెట్‌ను వీళ్లే పూర్తి చేసేలా కనిపించారు. ఈ క్రమంలో కార్తికేయ వేసిన బంతిని ఎదుర్కొన్న ఫిలిఫ్ సాల్ట్.. యశస్వికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్ 40* (28 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్) కలిసి కోహ్లీ మ్యాచ్ ముగించాడు. రాజస్థాన్ బౌలర్లలో కార్తికేయకు ఒక వికెట్ దక్కింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఫిలిప్ సాల్ట్ ఎంపికయ్యాడు.

అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. జైస్వాల్ 75 (47 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సులు) అర్ధశతకంతో రాణించాడు. చివర్లో ధ్రువ్ జురెల్ (35*) అదరగొట్టాడు. కెప్టెన్ సంజు (15) నిరాశపర్చాడు. రియాన్ పరాగ్ 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. హిట్‌మెయర్ 9, నితీశ్ రాణా 4* పరుగులు చేశారు. బెంగళూరు బౌలర్లలో యశ్, హెజిల్‌వుడ్, కృనాల్, భువీ ఒక్కో వికెట్ తీశారు.

**టీ20ల్లో కోహ్లీ వందో హాఫ్ సెంచరీ..**

ఫిలిప్ సాల్ట్ ఉన్నంతసేపు నిదానంగా బ్యాటింగ్ చేసిన విరాట్ కోహ్లీ.. ఆ తర్వాత జూలు విదిల్చాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. దీంతో టీ20ల్లో తన వందో హాఫ్ సెంచరీని నమోదు చేశాడు. ఈ క్రమంలోనే ప్రపంచ టీ20 క్రికెట్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన రెండో ప్లేయర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో డేవిడ్ వార్నర్ 108 హాఫ్ సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు.



# డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ

- ఏ దేశంలో లేని కుల వ్యవస్థ మన దేశంలోనే ఉన్నది
- భారత రాజ్యాంగం,సుప్రీంకోర్టు తీర్పు వల్లనే ఈ వర్గీకరణ సాధ్యమైనది.
- వర్గీకరణకు యావత్తు సమాజం సహకారం అందించింది
- మాకు సహకరించిన సమాజానికి ఎప్పుడూ కృతజ్ఞతగా ఉంటాం

**ఖమ్మం,ఏప్రిల్ 13(సిద్దిపేట పవర్ ):**ప్రపంచ వ్యాప్తంగా భూమి లేని వారైనా ఉన్నారు కానీ ఏ దేశంలో లేని కుల వ్యవస్థ మనదేశంలోని ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ అన్నారు. మండల పరిధిలోని వల్లభి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మొదట హైదరాబాదు నుండి కోదాడ మీదుగా వల్లభి గ్రామానికి చేరుకొని ప్రధాన సెంటర్ నుండి సీతారాముల దేవస్థానంలో పూజలు నిర్వహించి కాలినడకన ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహాన్ని ఆవిష్కరించి సభలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా భారతదేశంలో ముగ్గురు మహనీయులు జన్మించారని ఆ ముగ్గురు మహాత్మ జ్యోతిరావు పూలే,జగ్జీవన్ రావ్,డాక్టర్ అంబేద్కర్ మహనీయుల కుటుంబాలకు మనమెంతో రుణపడి ఉన్నామని తెలిపారు.ఆ ముగ్గురు పుట్టకపోతే ఈ వర్గాలకు ఈమాత్రం కూడా అవకాశాలు దొరికేవి కావన్నారు.కొన్ని కులాల వారే సంపద కలిగి ఉండాలని, స్వేచ్ఛగా తిరగాలని,సేవ చేయాలని ఈ దేశ సంస్కృతిలోనే ఉందని,కానీ వేల సంవత్సరాల క్రితం పుట్టిన మనల్ని ఈనాటికి అంటరాని వారిగానే చూడటం ఈ దేశంలో మాత్రమే ఉందని ఆవేదన చెందారు.ఈ కుల వ్యవస్థలో దళిత కుటుంబాలలో పుట్టిన బలహీన వర్గాలలో పుట్టిన ఎందరో మహానుభావులు ఈ దేశంలో కుల వివక్షనకు గురవుతూనే ఉన్నారన్నారు. 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని కానీ నేడు రాజ్యాంగం వల్ల సుప్రీంకోర్టు తీర్పు వల్ల వర్గీకరణ సాధించుకున్నామన్నారు. నేడు వర్గీకరణ న్యాయమైందని యావత్ సమాజమే తోడుగా నిలిచిందని వారందరికీ ఎప్పుడు కృతజ్ఞతలు తెలుపుతూ ఉంటామని తెలిపారు.వర్గీకరణ ఈ రెండు మూడు రోజుల్లోనే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టపరంగా అమలవుతుందని రానున్న రోజుల్లో తల్లిదండ్రులు పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని ఆ బాధ్యత సీరియస్ గా తీసుకోవాలన్నారు.ఎంత కష్టం వచ్చినా చదివే విషయంలో ఏమాత్రం తగ్గొద్దని రేపటి పిల్లల భవిష్యత్తుకు పునాది వెయ్యాలని అన్నారు. రానున్న రోజుల్లో మన పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ,ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నరసయ్య మాదిగ,మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ, ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ, వినసపల్లి అశోక్ మాదిగ, కూరపాటి సునీల్ మాదిగ, తూరుగంటి అంజయ్య మాదిగ,వంగూరి ఆనందరావు మాదిగ,బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ,నూకల నాగేశ్వరరావు మాదిగ,బొడ్డు అనిల్,పగిడి కత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి భూభారతి

- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- నిర్వహణ ఆ సంస్థకు అప్పగించాలి
- సచివాలయంలో సమీక్షా సమావేశం

**హైదరాబాద్ ఏప్రిల్ 13(సిద్దిపేట పవర్):**

భూభారతి అమలుపై అధికారులతో సచివాలయం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూభారతి పోర్టల్‌ను నేడు జాతికి అంకితం చేయబోతున్నట్లు తెలిపారు. సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూభారతిని రూపొందించాలని అధికారులకు సూచించారు. భూభారతి తాత్కాలికం కాదని.. కనీసం వంద సంవత్సరాల పాటు ఉంటుందని అన్నారు. భూభారతి వెబ్‌సైట్ సైతం అత్యాధునికంగా ఉండాలని తెలిపారు. భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. భూభారతి నిర్వహణ విశ్వసనీయత సంస్థకు అప్పగించాలని ఆదేశించారు.

# మోడీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ముందా..?

- రేషన్ షాపుల్లో ఇచ్చేవి మోడీ బియ్యమే..
- సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ సవాల్

**హైదరాబాద్ ఏప్రిల్ 13(సిద్దిపేట పవర్):**

మోడీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్ లోని జూబ్లీనగర్ లో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'గావ్ చలో'కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కిలోకు రూ.37 ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ గొప్పనా లేక రూ.10 ఇస్తున్న రేవంత్ రెడ్డి గొప్పనా అని ప్రశ్నించారు. ప్రతి పేదవారికి రూ. 37లు ఖర్చు పెట్టి మోదీ ప్రభుత్వం రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తుంటే, కనీసం ప్రధాని ఫొటో కూడా పెట్టకపోవడం దారుణమన్నారు. ఇన్నాళ్లు సన్న బియ్యం ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు.

# కేసీఆర్‌పై కోపంతో అంబేద్కర్‌ను అవమానించొద్దు..

- 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం నివాళులర్పించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్

**హైదరాబాద్ ఏప్రిల్ 13(సిద్దిపేట పవర్):**

మాజీ సీఎం కేసీఆర్ కోపంతో విశ్వమేధావి అయిన డా. అంబేద్కర్‌ను అవమానించడం మంచిది కాదంటూ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. 'నెక్లెస్ రోడ్డులోని 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం నివాళులర్పించాలి. నేడు బీఆర్ అంబేద్కర్ జయంతి నేపథ్యంలో స్వయంగా ముఖ్యమంత్రే ముందుకు వచ్చి కేబినెట్ మంత్రులతో సహా అంబేద్కర్ స్మృతి వనాన్ని సందర్శించి, ఆ మహనీయునికి నివాళులర్పించాలి. 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించి.. ఆయన స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేసే ప్రయత్నం చేశారు. ప్రపంచ దేశాలు అంబేద్కర్‌ను గౌరవిస్తున్నాయి. కానీ, మన పరిపాలన కేంద్రమైన సెక్రటేరియట్ పక్కనే నిర్మించిన 125 అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం గౌరవించకపోవడం సముచితం కాదు' అంటూ ఆమె పేర్కొన్నారు.

# శ్రీధర్‌బాబు.. మాట మార్చొద్దు

- బ్యాంక్ నుంచి అప్పు తేలేదా..?
- రూ. 170 కోట్ల కమీషన్ ఎందుకిచ్చారు
- దీనిపై సీఎం ఎందుకు స్పందించట్లేదు
- బీఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే..
- రుణ మధ్యవర్తి ఎవరో చెప్పాలి
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్ ఏప్రిల్ 13(సిద్దిపేట పవర్):**



మంత్రి శ్రీధర్ బాబుపై బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీజీఐఐసీకి ప్రభుత్వం 400 ఎకరాలు ఇచ్చిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. టీజీఐఐసీ బాండ్ల రూపంలో ఐసీఐసీఐ వద్ద అప్పు చేయలేదా? అని నిలదీశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్‌బాబు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ద్వైపాక్షిక ఒప్పందం చేసుకొని రుణం తీసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రుణం తీసుకునేందుకు రూ. 170 కోట్లు కమీషన్ ఇవ్వలేదా? ఆ కమీషన్ ఎలా ఇచ్చారో శ్రీధర్‌బాబే చెప్పాలంటూ ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ వివాదంపై సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే రుణ మధ్యవర్తి ఎవరో చెప్పాలంటూ ఆయన డిమాండ్ చేశారు.

# ఎట్టి పరిస్థితుల్లో క్షమాపణలు చెప్పను

- నోటీసులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ
- అభ్యర్థులకు జవాబివ్వడంలో చూపాలి
- టీజీపీఎస్సీపై నేను కూడా పరువు నష్టం దావా వేయబోతున్నా
- బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 13(సిద్దిపేట పవర్):**



ఎట్టి పరిస్థితుల్లో టీజీపీఎస్సీకి తాను క్షమాపణ చెప్పబోనంటూ బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి తేల్చి చెప్పారు. పూర్తి ఆధారాలతో గ్రూప్1 అవకతవకలు బయటపెట్టామన్నారు. ఆ అవకతవకలపై ఎదురవుతున్న ప్రశ్నలకు టీజీపీఎస్సీ సమాధానాలు చెప్పట్లేదన్నారు. నోటీసులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ అభ్యర్థులకు జవాబివ్వడంలో చూపాలన్నారు. టాప్ 500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా ఎందుకు లేదంటూ ఆయన ప్రశ్నించారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్లు ఎందుకిచ్చారని కూడా రాకేశ్ రెడ్డి టీజీపీఎస్సీని ప్రశ్నించారు. మహిళ, పురుషులకు వేర్వేరు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేశారు? మొత్తం 46 సెంటర్లుంటే 2, 3 సెంటర్ల నుంచే టాపర్స్ ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. రిటైర్డ్, కాంట్రాక్టు లెక్చరర్లతో గ్రూప్1 పేపర్లు దిద్దిస్తారా? అంటూ రాకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అవకతవకలపై తన పోరాటాన్ని కొనసాగిస్తానన్నారు. అంతేకాదు నోటీసులకు భయపడి క్షమాపణలు చెప్పనన్నారు. దీనిపై న్యాయ విచారణ జరిపిస్తే.. అన్ని ఆధారాలు చూపిస్తామన్నారు. అదేవిధంగా తాను కూడా టీజీపీఎస్సీపై పరువు నష్టం దావా వేయబోతున్నాను అంటూ రాకేశ్ రెడ్డి కూడా చెప్పారు.



## రాష్ట్రస్థాయి కథల పోటీలో రాజగోపాలపేట విద్యార్థికి బహుమతి

**సిద్దిపేట పవర్ న్యూస్** మాచిరాజు బాల సాహిత్య పీఠం నిర్వహించిన కథలు పోటీలో నంగునూరు మండలం రాజగోపాలపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని అక్షయ బహుమతి గెలుచుకుంది. మాచిరాజు సీతారామయ్య, రత్నకుమారి స్మారక బడి పిల్లల కథల 2025 పోటీని రాష్ట్ర స్థాయిలో మాచిరాజు బాల సాహిత్య పీఠం వ్యవస్థాపకుడు మాచిరాజు కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలో మొత్తం 541 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నంగునూరు మండలం రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఎ.అక్షయ పాఠశాల ఉత్సాహంతో రాసిన సీత కోరిక అనే కథకు ప్రోత్సాహక బహుమతి గెలుచుకుంది. రూ.300 నగదు బహుమతితో పాటు ఈ కథను జాతీయస్థాయి కథల పోటీకి ఎంపిక చేశారు. బహుమతి పొందిన విద్యార్థిని అక్షయను, కథలు రాసే విధంగా అక్షయను ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయురాలు లలితను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కనకయ్య, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్ళా

- స్ఫూర్తి ప్రధాత బాబా సాహెబ్ అంబేద్కర్
- తరాలు గడిచినా దళితుల రాతలు మారడం లేదు..
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ప్రతినిధి** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ దేశానికి స్ఫూర్తిగా రాజ్యాంగ నిర్మాత డా: బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ సంకెళ్లు వేయడం సరికాదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు.. దౌల్తాబాద్ మండలంలోని ముబారస్ పూర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తరాలు మారినా దళితుల జీవితాల్లో మార్పు రావడం లేదన్నారు..దళిత బంధు కార్యక్రమం ద్వారా కెసిఆర్ వారి జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేశారన్నారు. దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహంకు జయంతి సందర్భంగా నిషేధం విధిస్తే సంకెళ్లు బద్దలు కొడుదామని పిలుపు నిచ్చారు.. అక్షరమే ఆయుధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యా కుసుమం..అసమానతలు, అంటరానితనం నిర్మూలనకై అహర్నిశలు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ అని ఆయన కొనియాడారు..విభిన్న సంస్కృతుల భారత దేశం రాజ్యాంగాన్ని రూపొందించేందుకు విశేష కృషి చేసిన డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ కు జయంతి సందర్భంగా ముందస్తుగా ఘన నివాళి అర్పిస్తున్నమన్నారు..తరతరాల భవిష్యత్తుకై రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన అంబేద్కర్ స్ఫూర్తితో మాజీ సీఎం శ కేసీఆర్ గారు రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రగతి కోసం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ 'దళిత బాంధవుడి'గా నిలిచారని పేర్కొన్నారు..



## ఆవిర్భావ సభ ఖర్చుల కోసం కూలి పని

**సిద్దిపేట పవర్ న్యూస్**:బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభ కోసం ఆ పార్టీ నేతలు వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఈ నెల 27 న జరుగబోయే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు వెళ్లేందుకు ఖర్చుల నిమిత్తం నంగునూరు మండలం ఘనపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కూలి పని చేశారు. మహమ్మద్ అజాం వ్యవసాయ క్షేత్రంలోని మామిడి తోటలో బీఆర్ఎస్ నాయకులు కరెడ్ల లక్ష్మారెడ్డి, విజయ్ రెడ్డి, మహేశ్ గౌడ్, బాల నర్సయ్య, కిరణ్, మన్నే బాబు, అనిల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేశ్, రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, నరేశ్, శ్రీనివాస్ కూలి పనులు చేశారు. మామిడి చెట్లకు పాదులు తవ్వారు. వారి గడ్డి మోపులు మోశారు. కూలి పనులు చేసినందుకు వ్యవసాయ క్షేత్రం యజమాని అజాం రూ.10 వేలను బీఆర్ఎస్ నాయకులకు అందజేశారు.



## ఉగాది పురస్కారం అందుకున్న ఎజాస్ అహ్మద్

**సిద్దిపేట పవర్ న్యూస్**విద్యారంగంలో అవిరళ కృషి చేస్తున్న చేతిరాత నిపుణుడు, వ్యాఖ్యాత, న్యూస్ రీడర్ ఎజాస్ అహ్మద్ 2025 ఉగాది పురస్కారం అందుకున్నారు. తెలుగు జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ లోని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన వేడుకలో సుప్రీం కోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఈ ఉగాది పురస్కారాన్ని ఎజాస్ అహ్మద్ కు అందించారు. ఈ పురస్కారం ఆయన సతీసమేతంగా స్వీకరించారు. రూ.5 వేల నగదు రివార్డుతో పాటు రూ.20 లక్షల ప్రమాద భీమా సదుపాయం, ప్రశంసాపత్రం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ అప్పట్లో తాను పాత్రికేయ రంగంలో పనిచేసిన అనుభవాలు జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. విలువలతో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎప్పుడు గౌరవం ఉంటుందన్నారు. పాత్రికేయ రంగంపై ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరము ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో విలువలతో కూడిన ఉత్తమ పాత్రికేయులను ఉగాది పురస్కారాలతో సత్కరించిన తెలుగు జర్నలిస్టుల సంఘం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, సమాజ సేవకులు ఏఏబీఎస్ టీఏ దర్బార్ జంపని వ్యవస్థాపకుడు అత నిజాం బాబా, ఈదా స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఛైర్మన్ శ్యామూల్ రెడ్డి, అఖండ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విన్నకోట సురేశ్, ఏపీఆర్డీ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ శిల్ప ప్రియాంక, జర్నలిస్టుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పాత్రికేయులు పాల్గొన్నారు.

# రాజ్యంగా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వం పట్ల ప్రజలు నిరసనలు వ్యక్తం చేయాలి

**సిద్దిపేట పవర్ న్యూస్** జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేర్యాల మండలంలోని కొత్తదొమ్మట కమలాయపల్లి గ్రామాలలో జరిగింది. చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి గారి ఆధ్వర్యంలో

పాదయాత్రలో భాగంగా చేర్యాల మండలం కొత్త దొమ్మాట, కమలాయపల్లి గ్రామలలో జరిగిన కార్యక్రమంలో తొలుత అంబేద్కర్ , గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ ,మహాత్మా గాంధీ ,రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామంలో పర్యటించారు. గురుజకుంట పాతదమ్మాట , గ్రామాలలో ర్యాలీలో పాల్గొని ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు కొమ్ము రవి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్థించడం సిగ్గుచేటని,ప్రధాని మౌనం వహించడం పట్ల దేశ ప్రజలు విస్తూపోతున్నారు.రాజ్యాంగం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని,బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన వారియొక్క నైతిక సామాజిక హక్కుల పరిరక్షణ కోసం రాజ్యంగా అండగా ఉంటుందని అటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం




కలిగించే బీజేపీ ప్రభుత్వానికి బీజేపీ నాయకత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టితో సిసి రోడ్లు నిర్మాణం . ప్రతి గ్రామానికి రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, మండల కోఆర్డినేటర్ మేడ శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ మంజ మల్లేశం, pacs చైర్మన్ మెరుగు కృష్ణ,మద్దూర్ మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానీబాబు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్క సంతోష్ బుమని బాలరాజు ఆరుట్ల వినీత్ మార్కెట్ డైరెక్టర్ భైరగోని భాను బైతి శీను , శవాళ్ళ రాజయ్య ముస్తాల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు బైతి శ్రీనివాస్ కొలుపుల యాదగిరి, సింగపాక కుమార్ , బాబు, రాజు, రాజేష్, మెడిచేల్మి రాకేష్,మహిళా కాంగ్రెస్ నాయకులు రేకులపల్లి విజయలక్ష్మి జిల్లా నాయకులు మండల,గ్రామ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు,పార్టీ అనుబంధ నాయకులు,ప్రజలు ,కో ఆర్డినేటర్లు అందరూ పాల్గొన్నారు..



## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు

**సిద్దిపేట పవర్ న్యూస్** త్వరలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో పార్టీలో చేరికలతో సందడి వాతావారణం నెలకొంది. ఇవాళ జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.స్థానిక మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మండలానికి చెందిన డైరెక్టర్ బాలరాజ్, సర్పంచ్ సిద్ధప్ప, నాయకులు అనిల్, దేవయ్య, సాల్మన్, రఫీ, రాజు, శివకుమార్,సిద్దు,గోపాల్, పవన్ కుమార్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే కొన్నింటి మాణిక్యరావు పార్టీ కండువా వేసి టిఆర్ఎస్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, పిఎసిఎస్ చైర్మన్ మచేందర్, పార్టీ సీనియర్ నాయకులు గుండప్ప ,విజయ కుమార్, మండల పార్టీ నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి వారిని దర్శించు కున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కరావు



**సిద్దిపేట పవర్ న్యూస్** శ్రీ మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం వచ్చిన శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్)ఏ భాస్కర రావు గారు కుటుంబ సభ్యులతో వచ్చి స్వామివారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం శేష వస్త్రములు అందించారు కొమురవెల్లి మల్లన్న ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీమతి అన్నపూర్ణ మేడం గారు స్వామివారి చిత్రపటాన్ని అందించారు ఈ సందర్భంగా ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ పర్యవేక్షకులు శ్రీరాములు సురేందర్ రెడ్డి ఎలక్ట్రికల్ ae భాస్కర్ రావు ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఉన్నారు

## దేవులపల్లి రమేశ్ కు సాహిత్య శిల్పి బిరుదు ప్రధానం



**సిద్దిపేట పవర్ న్యూస్** :సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి రమేశ్ కు సాహిత్య శిల్పి బిరుదు లభించింది. చిక్కడపల్లిలోని హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో ఆదివారం రమేశ్ కు ఈ బిరుదును ప్రధానం చేశారు. రామదాసు సాహితీ కళాసేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సాహిత్య సేవలను అందిస్తున్నందుకు రమేశ్ ఈ బిరుదును అందుకున్నారు. వార్షికోత్సవంలో విశిష్ట అతిధిగా పాల్గొన్న ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాసు, ముఖ్య అతిథులు డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ రాధా కుసుమ, రామకోటేశ్వరరావు ఈ బిరుదును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ తన సాహిత్య సేవలను గుర్తించి సాహిత్య శిల్పి బిరుదు ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు రామకృష్ణ, చంద్రమౌళి, రవీంద్రబాబు, మేటూరి నారాయణరావు, భీమ శ్రీనివాసరావు,కళాకారులు పాల్గొన్నారు





# సిద్దిపేట లో సురభి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్నాతకోత్సవం..

- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ రఘునందన్ రావు , ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట పవర్ న్యూస్** సురభి మెడికల్ కాలేజి మొదటి బ్యాచ్ (2019) విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్సురభి మెడికల్ కాలేజీ 2019 మొదటి బ్యాచ్ స్నాతకోత్సవం లో పట్టాలు పొందుతున్న వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు ..తెలంగాణ ఏర్పడిందే మనకు సేవలు పెంచుకోవడానికితెలంగాణ దేశంలోనే వయసులో చిన్నది అయిన అభివృద్ధిలో ముందుందికళాశాల అనుమతులు తీసుకున్నప్పుడు ఉన్న సౌకర్యాలకు.. ఇప్పటికీ అనేక వసతులు మెరుగుపడ్డాయి..భవిషత్ లో వైద్య సౌకర్యాలతో పాటు పేదలకు మంచి వైద్యం అందించేలా ఉండాలిరేపటి నుండి డాక్టర్ వృత్తిలో ఉండే మీకు ఒక సూచన.. మీరు వైద్యో నారాయణ హరి.. రోగుల పట్ల పాజిటివ్ దృక్పథం తో ఉండాలి



రోగికి మార్గదర్శకత్వం చేయాలి.. పేషంట్స్ వచ్చిన తరువాత కంటే రోగం రాకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని అవగాహన కల్పించాలిచాలా మందికి డయాలసిస్ కేసులు వస్తున్నాయి.. ఆహారపు అలవాట్లు..అధిక డోస్ మందుల వల్ల వ్యాధులు వచ్చి చనిపోతున్నారు..డాక్టర్లుగా సమాజంలో మీకు భగవంతుడితో సమానంగా గౌరవింపబడతారు.. వృత్తిపరంగా మీకు చాలా ప్రాధాన్యత గౌరవం ఉందికాలేజీలకు మౌలిక సదుపాయాలు ప్రభుత్వ ఏర్పాటు చేస్తుందిపట్టాలు పొందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సంతోషంగా ఉన్నారు.. మీ గ్రామం మీ తల్లిదండ్రులు గౌరవాన్ని కలగజేస్తున్నారు..నేను విద్యార్థి సంఘ నాయకుడిగా ఉన్నప్పటి నుండి హరిందర్ పరిచయం..ఇక్కడ మరిన్ని సీట్లు రావాలి.. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలికేంద్రం ,రాష్ట్రం ఫెడరల్ సిస్టమ్ లో హెల్త్ పై రాష్ట్రాలకు లాభం జరిగే విధంగా ఉండాలి..మేము పొలిటికల్ డాక్టర్ లుగా మున్నాభాయ్ mbbs లుగా ముందుంటం..మేము 5 సంవత్సరాలకు ఒకసారి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.. మా పర్ఫామెన్స్ నచ్చితే పాస్ అవుతాం..పట్టాలు పొందుతున్న డాక్టర్లు ఒక ప్రతిజ్ఞ తీసుకోవాలిసమాజములో డాక్టర్ లుగా ప్రజల ఆశీర్వాదంతో .. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది..

# ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో..

# అంతే స్పీడ్‌గా ఓడింది



**సిద్దిపేట పవర్**రాష్ట్రంలో ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో.. అంతే స్పీడ్‌గా ఓడిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. గజ్వేల్ పట్టణంలోని శోభా గార్డెన్‌లో బీఆర్ఎస్ నాయకులతో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమై బీఆర్ఎస్ రజతోత్సవ సభపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పెద్ద మీటింగ్‌లు పెట్టలేదు ఎలక్షన్లలో తప్ప. ఇప్పుడు పెట్టే ఈ మీటింగ్ ప్రతిష్టాత్మకమైనది. ప్రతి నియోజకవర్గం నుండి కార్యకర్తలు స్వచ్ఛందంగా వస్తామని అంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మంది హాజరు కావాలి అని హరీశ్ రావు పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి పాలనలో వ్యాపారాలు పూర్తిగా నడవడం లేదు. ఏ వ్యాపారిని అడిగినా వ్యాపారం లేదు అంటున్నారు. రేవంత్ పాలనపట్ల ప్రజలు విసిగిపోయారు. ఒక మండలంలో చూస్తే 5,100 మందికి రుణమాఫీ అయితే 7,300 మందికి రుణ మాఫీ కాలేదు. గజ్వేల్‌లో ప్రతి కులానికి ఏదో విధంగా బీఆర్ఎస్ పాలనలో న్యాయం చేశామని హరీశ్‌రావు గుర్తు చేశారు.లోకల్ బాడీ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు లాభం అవుతుంది. నాయకులు సమావేశానికి కార్లలో కాకుండా కార్యకర్తలతో బస్సుల్లో రావాలి. సభకు వచ్చిన కార్యకర్తలను ఇంటికి చేర్చే వరకు నాయకులు జాగ్రత్త తీసుకోవాలి. మహిళా నాయకులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశాం. వచ్చిన ప్రతి కార్యకర్త సభకు హాజరుకావాల్సిందే. నాయకులు మండలాల వారీగా సమావేశం ఏర్పాటు చేసుకోవాలి. నాయకులు పనిచేస్తే లోకల్ బాడీ ఎన్నికల్లో మనమే గెలుస్తాం. గజ్వేల్ నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు గెలుస్తాం అని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పాలనలో ఇండ్లు, షాపులు కిరాయికి దొరికేవి కావు. ఇప్పుడు ఎక్కడ చూసినా టూ లెట్ బోర్డులు కనపడుతున్నాయి. దేవుడిపై ఒట్టు పెట్టి దేవుణ్ణే మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి. అటు అసెంబ్లీలో ఇటు బయట ఎక్కడైనా అబద్ధాలు చెప్తాడు. యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్ అని రేవంత్ అన్నాడు. ఇచ్చిన హామీలు ఎగ్గొట్టుడు, అబద్ధాలు చెప్పుడు, చెట్లు నరకుడు ఇవి రేవంత్ రెడ్డి బ్రాండ్స్. చెట్లు పెట్టే వంతు కేసీఆర్‌ది అయితే చెట్లు నరకుడు రేవంత్ రెడ్డి వంతు. ఎకరాలకు ఎకరాలు చెట్లు నరికిస్తున్నాడు.

రైతులు చెట్లు నరికితే కేసులు పెడతారు. మరి 400 ఎకరాలలో చెట్లు నరికితే రేవంత్ రెడ్డిపై కేసు పెట్టరా. 170 కోట్ల లంచం ఇచ్చి అప్పులు తెచ్చింది రేవంత్ రెడ్డి. 400 ఎకరాల భూమి కుదవ పెట్టి 10 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారు. అడిగితే కుదవ పెట్టలేదు అంటున్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం అప్లికేషన్ పెట్టానని హరీశ్‌రావు తెలిపారు.రేవంత్ రెడ్డి వల్ల అధికారులు బలయ్యే పరిస్థితి వచ్చింది. జాకీలు పెట్టి లేపినా కాంగ్రెస్ పార్టీ లేచే పరిస్థితి లేదు. గ్రామాలలో సన్న బియ్యం ఇస్తున్నారు అందులో 40 శాతం నూకలే. నూకలు లేకుండా గురుకులాలకు ఏ విధంగా కేసీఆర్ సన్న బియ్యం ఇచ్చారో అదే విధంగా ఇవ్వండి. వద్దు కొనమని అడిగితే నూకలు బుక్కండి అన్నది బిజెపి ప్రభుత్వం. నూకలు ఉన్న బియ్యం ప్రజలకు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం. 14 వేల కోట్ల రూపాయల రైతు బంధు ఎగ్గొట్టి అసంపూర్తిగా రుణ మాఫీ చేసిండు. కేసీఆర్ ప్రభుత్వంలో కరోనా కాలంలో కూడా రైతు బంధు ఇచ్చాడు. కాంట్రాక్టర్ లకు బిల్లు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. నేడు కాంట్రాక్టర్ లను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. సెక్రటేరియట్ లో కాంట్రాక్టర్లు ధర్నా చేస్తున్నారు.



## నేటి నుంచి బేతాళ స్వామి జాతర ప్రారంభం

**సిద్దిపేట పవర్** ఏడుపాయల వనదుర్గామాత జాతర తర్వాత అంతటి ప్రాచుర్యాన్ని పొందిన జాతర బేతాళ స్వామి జాతర. అల్లాదుర్గంలో కొలువుదీరిన బేతాళ స్వామి దేవాలయం రాష్ట్రంలోనే రెండవ ఆలయంగా ప్రసిద్ది చెందినది. ఈ ఆలయాన్ని 4 వందల సంవత్సరాల క్రితం నిర్మించినట్లు ప్రాచుర్యంలో ఉంది.వందల ఏండ్ల క్రితం తీవ్రమైన వ్యాధులు ప్రబలి ప్రజలు మృతిచెందడంతో ప్రజలకు వ్యాధులు నయమై ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని భూత,ప్రేత, పిశాచ గణాలకు అధిపతిగా పిలువబడే బేతాళుడి విగ్రహాన్ని ప్రతిష్టించినట్లుగా వాడుకలో ఉంది. గ్రామానికి బేతాళుడు రక్షగా ఉన్నాడని ప్రతియేటా జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.వారం రోజులపాటు జాతర వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ జాతరకు జిల్లా నలుమూల నుంచే కాకుండా కర్నాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు హాజరవుతారు. స్వామిని నమ్ముకున్న భక్తులకు వారు కోరిన కోరికలు నెరవేరుతాయని ప్రగాఢ విశ్వాసం. అలా కోరికలు తీరిన వారు స్వామివారికి బోనాలు సమర్పించి తమ మొక్కులను చెల్లిస్తారు.

**వారం రోజులపాటు జాతర..**

ఈ జాతర ఉత్సవాలను వారం రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. 14వ తేదీన పోలేరమ్మ దేవతకు బోనాలు, 15వ తేదీన పోచమ్మ దేవతకు బోనాలు, 18వ తేదీన దుర్గమ్మ దేవతకు బోనాలు, 17వ తేదీన బేతాళ స్వామికి బోనాలు, 18న బేతాళ స్వామికి ఎడ్ల బండ్ల ఊరేగింపు, 19న భాగవతం, 20న భజనలు, 21న సాంస్కృతిక కార్యక్రమాలు, 22న పాచి బండ్ల ఊరేగింపు నిర్వహించడం జరుగుతుంది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌర్యం కలగకుండా ఉండేందుకు నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లను చేశారు.



## పాలన చేతగాక రాష్ట్రాన్ని దిగజారుస్తున్నారు..

- కాంగ్రెస్ ప్రభుత్వంపై దాసోజు శ్రవణ్ ధ్వజం

**సిద్దిపేట పవర్** కాంగ్రెస్ ప్రభుఅబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పరిపాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. అందుకే గతంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణను రోజురోజుకూ అన్ని రంగాల్లో దిగజారుస్తున్నారని విమర్శించారు. ఏప్రిల్ 17న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్‌లో నిర్వహించనున్న రజతోత్సవసభ సన్నాహక సమావేశాన్ని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించారు.త్వంపై దాసోజు శ్రవణ్ ధ్వజంఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో విజయం సాధించడంతో పాటు పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్ర స్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన ఘనత ఉద్యమసారథి కేసీఆర్‌దే అని కొనియాడారు. వడ్డించిన విస్తరిలా ఉన్న రాష్ట్రాన్ని అబద్ధాలు, అపోహలతో కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తోందన్నారు. జీడీపీలో, తలసరి ఆదాయంలో ముందున్న తెలంగాణ ప్రస్తుతం గణనీయంగా పడిపోయిందంటే కాంగ్రెస్ పార్టీ చేతగానితనమే అని ఆరోపించారు.



## రజతోత్సవ వేడుకకు రూ.రెండు లక్షల విరాళం

**సిద్దిపేట పవర్** ఈనెల 27న ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు రామగుండం నియోజకవర్గం నుండి వెళ్లే కార్యకర్తల ఖర్చుల నిమిత్తం దళిత బంధు లబ్ధిదారులు రూ.రెండు లక్షల విరాళాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తరలివెళ్లాలని, అందుకు నాయకులు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. దళిత బంధు పొందిన లబ్ధిదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఖర్చుల నిమిత్తం డబ్బులు సమకూర్చడం అభినందనీయమని అన్నారు. బీఆర్ఎస్ అంటే తమకున్న గౌరవాన్ని తెలియజేస్తూ కేసీఆర్ పై తమకున్న అభిమానాన్ని చాటడం గొప్పవిషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

## శ్రీపాదరావు బాటలో నడుద్దాం: మంత్రి శ్రీధర్‌బాబు



**సిద్దిపేట పవర్** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 26వ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. మంత్రి శ్రీధర్ బాబు శ్రీపాదరావు చిత్రపటానికి నివాళుల అర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీపాదరావు చూపించిన బాటలో నడవాలని, సీనియర్ల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. విద్యా, వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీపాదరావు చెప్పిన మాటల స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల, పట్టణ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## విష అల్పాహారం – 30 మంది విద్యార్థులకు అస్వస్థత




**సిద్దిపేట పవర్** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోని సమీకృత బాలికల హాస్టల్ లో ఆదివారం రోజున అల్పాహారం తిన్న తర్వాత 30 మంది విద్యార్థులు అస్వస్థత గురయ్యారు వివరాల్లోకెళ్తే ఆదివారం రోజున ఉదయం విద్యార్థులకు ఇవ్వాల్సిన రాగి జావ ఇవ్వలేదు ఉదయం 8:30 గంటల ప్రాంతంలో ఇడ్లీలు అల్పాహారంగా ఇవ్వడంతో ఇడ్లీలు తిన్న విద్యార్థులు దాదాపు 30 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారువిద్యార్థులకు కడుపునొప్పి వాంతు లతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి విద్యార్థులు వెల్లగా హాస్పిటల్లో ఉన్న డాక్టరు సిబ్బంది చికిత్స చేశారుఈ సందర్భంగా పలు విద్యార్థులు మాట్లాడుతూ ఇడ్లీ పాయిజన్ కావడం వల్లనే మాకు వాంతులు కడుపునొప్పి రావడం జరిగిందన్నారు ఇంతే కాకుండా హాస్టల్లో విపరీతమైనటువంటి సమస్యలను ఎదుర్కొంటున్నామని బోరున ఏడ్చారుహాస్టల్లో ఫ్యాన్లు లేవని పలుమార్లు వార్డెన్ నరసమ్మకు వివరించినప్పటికీ స్పందించలేదన్నారు అన్నంలో కూడా వెంట్రుకలు వస్తాయని ఆహారం తినలేని పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థులు వారి గోడును తెలియజేశారు వార్డెన్ నర్సమ్మను వివరణ కోరగా వాంతులు కడుపునొప్పి రావడం వాస్తవమేనని కొంతమంది విద్యార్థులకే వచ్చిందని ఇడ్లీలో పులుపు ఎక్కువ కావడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారువిద్యార్థులను వెంటనే హాస్పిటల్కు పంపించి చికిత్స చేయించడం జరిగిందన్నారు పిల్లల తల్లి తండ్రులు హాస్టల్ కు వచ్చి ఎప్పుడు హాస్టల్లో సమస్యలు ఉంటాయని తల్లిదండ్రులు తెలియజేశారు ఉన్నతాధికారులు స్పందించి పిల్లలకు ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరారు

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**సిద్దిపేట పవర్**మండలంలోని గంగారం గ్రామ పరిదిలోని ఊషన్నపల్లెకు చెందిన పెండ్లి సంపత్ గత సంవత్సరం కరెంట్ షాక్ తో మృతి చెందాడు. కాగా మృతుని భార్య అనసూర్యకు రూ. లక్ష ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే విజయరమణారావు కాల్వశ్రీరాంపూర్ లో ఆదివారం అందించారు. సంపత్ కాల్వశ్రీరాంపూర్ సహకార సంఘంలో క్రాఫ్ లోన్ తీసుకొని బీమా చేయించుకున్నాడు.కాగా సంపత్ కరంట్ షాక్ కు గురై మృతి చెందడంతో సంఘం ద్వారా మంజూరైన చెక్కును మృతుడి భార్య అనసూర్యకు అందించినట్లు సహకార సంఘం చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, సీఈవో కోలేటి శ్రీనివాస్ తెలిపారు. బ్యాంకు అకౌంట్ కలిగి ఉన్న రైతులందరూ పీఎం బీమా సురక్షా యోజన ద్వారా రూ.450 చెలిస్తే సాధారణ మరణం వల్ల రూ.2లక్షలు, ప్రమాద బీమా రూ. 4 లక్షలు బీమా అందనున్నట్లు వివరించారు. కావున రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గట్టుభూత్కూర్ లో వైభవంగా సీతారామచంద్ర స్వామి రథోత్సవం



**సిద్దిపేట పవర్** గంగాధర మండలం గట్టుభూత్కూర్ లో సీతారామచంద్రస్వామి రథోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సీతారామ సమేత లక్ష్మణుడు, స్వామి విగ్రహాలను ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి ఫల, పుష్ప, పంచామృతాలతో అభిషేకించారు. అనంతరం సీతారామ, లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను రథంలో ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. గ్రామస్తులు సీతారాముల స్మరణ చేస్తూ రథాన్ని లాగుతూ ముందుకు సాగారు. మహిళలు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. సీతారామచంద్రస్వామి రథోత్సవంతో గ్రామంలోని వీధులన్నీ భక్తి భావంతో నిండిపోయాయి. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంకణాల రాజగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రోమాల రమేష్,శాఖ జిల్లా మచ్చ శాఖ అధ్యక్షుడు గంగాధర కనుకయ్య, రెడ్డి సంఘం అధ్యక్షుడు కంకణాల మల్లారెడ్డి, కంకణాల సత్యనారాయణ రెడ్డి, మల్కాపురం రాజేశం గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దొడ్డు రకం వరి ధాన్యంకు రూ. 500 బోనస్ ఇవ్వాలి



**సిద్దిపేట పవర్**ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వరి ధాన్యంలో తేడా లేకుండా దొడ్డు వడ్లకు సైతం రూ. 500 బోనస్ ఇవ్వాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల్లో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించి, నేడు తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సన్న ధాన్యంకు మాత్రమే బోనస్ ఇవ్వడం అంటే రైతులను మోసం చేయడమే అవుతుందన్నారు.10 లక్షల మందికి పైగా రుణమాఫీ కాని వారు ఉన్నారని, ప్రభుత్వం మాత్రం రుణమాఫీ పూర్తయిందని చెప్పడం సిగ్గుచేటన్నారు. పంట సాగు చేసే సమయంలో ఇవ్వాల్సిన రైతు భరోసా పంట పూర్తి కావొస్తున్నా వేయడం లేదని, ఇప్పటికే ఒక విడత రైతు బంధు ఎగొట్టారని విమర్శించారు..కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు దండుగ అన్న కాంగ్రెస్ నాయకులు నేడు కరువు కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాణాధారంగా పనిచేస్తున్న విషయం మరిచిపోవద్దన్నారు.

**అధికారంలోకి వొస్తే పూర్తి చేసేవాళ్లం..**

కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు పూర్తి చేసినా, వాటిలోకి నీళ్లు విడువడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేసీఆర్ హయాంలోనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులతోపాటు ప్రధాన కాలువలు పూర్తి చేయడం జరిగిందని, ఈ సారి అధికారంలోకి వొస్తే పూర్తి చేసే వారమన్నారు.

ఎమ్మెల్యేగా గెలువగానే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గంలోని చిన్న కాలువలు పూర్తి చేసి.. చెరువు కుంటలు నింపి సస్యశ్యామలం చేయాలని కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని.. అదేవిధంగా అసెంబ్లీలో ప్రస్థావించడం జరిగిందన్నారు. మంత్రుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు.6 గ్యారంటీలు, 420 హామీలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య పేర్కొన్నారు. సన్న బియ్యంలో నూకలే ఎక్కువ ఉంటున్నాయని ఆయన విమర్శించారు. సాగునీటి కాలువలు పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని ఆయన ప్రశ్నించారు.దేవుళ్ల మీద ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయకుండా దేవుళ్లను కూడా మోసం చేశాడని ఆయన విమర్శించారు. కేసీఆర్ చలవతో నేడు పుష్కలంగా వరి ధాన్యం పండుతుందని, రూ. 500 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కె హరి కృష్ణారెడ్డి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, శ్రీధర్, పాత్కుల బాలేష్, జహంగీర్, కమలాకర్, సుతారి రాంబాబు తదితరులు ఉన్నారు.